50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL 18 | విడిప్రతి 50 పైసలు | శుక్రవారం 16-2-1979

మీ ఆధునికరబ్బరు షెల్లర్లు అత్యధిక దిగుబడులతో మీకు అధిక లాభాలు చేకూర్చు
RAWAL (BOMBAY)
"రావల్"
కంపెనీవారి రబ్బరు రోలర్లనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్స్
సాధు నారాయణరావు & కో
సంతపేట (ఫోన్ 929) నెల్లూరు-1

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 7

To Start Industries
For Project reports
For Technical know how
contact
'INNOVATIONS'
9 A, M. T. H. Road,
MADRAS - 49
Phone : PP 662868

# యాదవ్ పతనంతో జనతాలో ముసలం!




ఇక ప్రత్యక్ష పోరాటంలో ఉత్తర దక్షిణ ధృవాలు

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి రామ్‌నరేష్ యాదవ్ తొమ్మిది ఓట్ల తేడాతో శాసనసభా పక్షం విశ్వాసాన్ని కోల్పోయి, పదవికి రాజీనామాచేశారు. 390 మంది సభ్యులున్న యు. పి. జనతా లెజిస్లేచర్ పార్టీలో యాదవ్‌కు 190 ఓట్లు, ప్రత్యర్థులకు 199 ఓట్లువచ్చాయి; ఒక్క ఓటు మురిగిపోయింది. ఫలితం తెలిసిన వెంటనే యాదవ్ రాజీనామా చేయకపోవడంతో, శాసనసభలోని ఇందిరాకాంగ్రెసు సభ్యుల మద్దతుపొందడానికి ఆయన ప్రయత్నించవచ్చునని పరిశీలకులు భావించారు. కానీ, 15 తేది రాత్రి ఆయన రాజీనామాలిచ్చి పదవినుంచి తప్పుకున్నాడు.

ఇది యాదవ్ ఒక్కడి ఓటమిమాత్రమే కాదు. నిజానికి యాదవ్ నిమిత్తమాత్రుడయ్యాడు. పడిపోయినవాడు యాదవ్, పడగొట్టినవాడు చరణ్. అంటే ఈ ఓటమి ఉపప్రధాని చరణ్‌సింగుదీ; ఆయన నాయకత్వం వహిస్తున్న బి.ఎల్.డి. వర్గానిదీ అన్నమాట.

ఉత్తరప్రదేశ్ రాజకీయాలలో ఇటీవల జనసంఘానికి బి. ఎల్. డి. కి మధ్య రేగిన దావాతో జనతాపార్టీ రెండుగా చీలిపోయింది. యాదవ్ తన మంత్రివర్గం నుంచి జనసంఘ్‌కు చెందిన ఇద్దర్ని తొలగించడంతో ప్రారంభమైన సంక్షోభం, రోజురోజుకూ పెరుగుతూ వచ్చిందేగానీ, దాన్ని అధిష్ఠానవర్గం ఏమాత్రం అదుపు చెయ్యలేకపోయింది. జనసంఘానికి చెందిన

## అంతం కాదిది ఆరంభం!

పదముగ్గురు మంత్రులు రాజీనామా చేయడంతో పరిస్థితి మరింత విషమించింది, కాడో పేడో తేలిపోయే దశకు వచ్చింది. యాదవ్‌ను పదభ్రష్టుణ్ణి చేయాలన్న ప్రత్యర్థివర్గం కోర్కెకు అధిష్ఠానవర్గం కూడా అనుకూలత కనబర్చింది. ఐనా యాదవ్ జనతా లెజిస్లేచర్ పార్టీ విశ్వాసం కోల్పోతాడని పరిశీలకులు ఊహించలేదు. మొదట్నుంచీ ఇది జనసంఘం, బి. ఎల్. డి. యుద్ధంగానే సాగుతూంది; ఆర్. ఎస్. ఎస్. ప్రభావంతో జనసంఘం యాదవ్ మీద ధ్వజమెత్తింది. కాబట్టి ఇతర వర్గాల సహకారం జనసంఘ్‌కు లభించకపోవచ్చునని పరిశీలకులు భావించారు.

పైగా 14 తేది ఢిల్లీలో చరణ్‌సింగ్ పూర్వపు 'ప్రజాస్వామ్య కాంగ్రెసు' పార్టీయులందరికీ విందుచేయడం; దానికి జగ్జీవన్‌రామ్, బహుగుణ తదితరులు హాజరుకావడాన్నిబట్టి యాదవ్ ప్రత్యర్థులకు జగ్జీవన్‌రామ్ మద్దతు లభించబోదని

–తరువాయి 7 వ పేజీలో

# ఇద్దరు హరిజనులను చిత్రవధచేసి కాల్వలో పారేశారు!

వెంకటగిరితాలూకా పూలరంగడిపల్లెకు చెందిన ఇద్దరు హరిజనులను ఎవరో మహా దారుణంగా పరమ జుగుప్సాకరంగా హత్య చేసి కాల్వలో పారేశారు. ఇటీవలి రోజుల్లో ఇంత ఘోరమైన కిరాతకమైన హత్యలు జిల్లాలో జరగలేదేమో! ఈ దుష్కృత్యం ఎవరు చేశారో, ఎందుకు చేశారో ఇంతదాకా పోలీసు దొరకకపోవడం ఆశ్చర్యంగా ఉంది.


ఈ హత్యలు ఎప్పుడు జరిగిందీకూడా తెలియదు. వెంకటగిరికి నాలుగుమైళ్ళలో తాళ్లపల్లి, సిద్ధాగుంట గ్రామాల సమీపాన, గురిగింజకాల్వ ఉంది. ఆ కాల్వలో 12 తేది ఉదయం రెండు శవాలు తేలాయి. ఆ చుట్టుపక్కల పొలాల్లో పనిపాటలు చేసుకునేవాళ్ళు వస్తూపోతూ శవాలను చూశారట. వెంటనే వాళ్లు వెంకటగిరి పోలీసుకు వర్తమానం అందజేశారట. పోలీసులవచ్చి శవాలను వెలికితీసి, ఫోటోలు తీయించి, పోస్టుమార్టెంకు పంపారట.

## వెంకటగిరి అమానుషం

హతులైన ఇద్దరూ మగవాళ్ళు; నలభై ఏళ్ళలోపు వయస్సువాళ్ళు; దృఢకాయులు. ఐతే వాళ్ళెవరైందీ ఏవూరివారైందీ ఇక్కడెవరూ గుర్తించలేకపోయారట. పోస్టుమార్టెంలో శవాలమీద కత్తిపోట్లు నెత్తురు గాయాలు ఉన్నట్లు, ఇద్దరిగొంతులూ బాగా

–తరువాయి 7 పేజీలో

మీరు నిరుద్యోగులా?
మీ వూర్లో వుంటూనే నెలకు రూ 500 ల వరకు సంపాయించండి.
అద్దెల్లో మావద్దకు రాండి.
మేము మీకు సహాయపడతాం.
జయప్రద
ఫైనాన్స్ సిండికేట్
వి. ఆర్ కాలేజి గ్రౌండ్సు ఎదురుగా
ట్రంకురోడ్, నెల్లూరు.

TEXMO టెక్స్‌మో ISI
IS : 325

మోటార్లు, పంపులు
మోనోబ్లాకులు–
పిస్టన్ పంపులు
వగయిరాలకు–
నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్లు –
జయలక్ష్మి ట్రేడర్స్ ఫోన్ 1895
(కో ఆపరేటివ్ బ్యాంకుకు దక్షిణం)
గాంధీనగర్ – నెల్లూరు

దీ నెల్లూరు జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్
( రిజిష్టరు నెం 10/60 )
స్టోన్‌హవున్‌పేట - నెల్లూరు-2.

—సర్వసభ్య సమావేశము—

తే 4-3-1979 ది ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ పాండురంగ అన్నదాన సమాజములో శ్రీ బి. కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన పై అసోసియేషన్‌వారి సర్వసభ్యసమావేశము జరుగును

—విజెండా—

1) 1976 సం. నుంచి 1979 వ సం. వరకూ అసోసియేషన్ జమాఖర్చులు మరియు కార్యదర్శి నివేదిక.
2) తే 25-1-1979 ది నుండి జరిగిన బంద్ సందర్భముగా సేకరించిన విరాళముల జమాఖర్చుల నివేదిక.
3) 1979 - 80 సంవత్సరములో అసోసియేషన్ చేపట్టవలసిన కార్యక్రమములపై చర్చ.
4) ఇతర విషయములు.

పై సమావేశమునకు నెల్లూరు జిల్లాలోని లారీ యజమానులందరూ హాజరుకావలసినదిగా ప్రార్థన.

ఇట్లు,
యల్. వేణుగోపాల్‌రావు, బి. ఎ.
సెక్రటరి

# పంచాయితీ ఎన్నికలకు అప్పుడే ఫిరాయింపులు!

మునిసిపాలిటీ, పంచాయితీ ఎన్నికల వేడి యింకా పుట్టకపోయినా అభ్యర్థిత్వాల ఆరాటం, రాజకీయ వాతావరణం అలుము కొంటూంది. అసలు ఎన్నికలు జరుగు తాయా అనే సందేహం మందికి ఉన్నా; జరక్కపోవచ్చునే అనుకొంటూ ఉన్నారు. జరిగినా జరక్కపోయినా మన ప్రభుత్వం పుదారికదా అనే వేదాంతులూ ఉన్నారు. ఏమైనా పంచాయితీ ఎన్నికలు జాగవు అనే నెగటివ్ ధోరణిలో పడి ఉమకుండా వివిధ కక్షల నేతలు పట్టుకోవడం కన్నా, ముందుచూపుతో జాగ్రత్తపడటం మేలనే ధోరణిలో ఒంగోలు జిల్లా రాజకీయ నాయకులు ఎన్నికల సమరానికి సన్న ద్ధులవుతున్నారు.

ఆలవాటుప్రకారం ఎన్నికలనేసరికి రక రకాల రంగులు బయటపడుతున్నాయి; నాయ కుల ధోరణులు విచిత్రవిచిత్రంగా మారిపో తున్నాయి. అందలాలు వేసుకొని, ఆసనంలో ప్రవృత్తులు మారుతూ, లాభ దాయకమనుకొన్న పార్టీలో నాయకులు చల్లగా వచ్చి కలిసిపోతున్నారు. అన్నిపార్టీల లోకి ఇందిరాకాంగ్రెస్‌కే గిరాకీ ఎక్కువగా వుంది. అది సహజమే! శాసనసభ ఎన్నిక లప్పుడు కాంగ్రెసు పుట్టి ముంచి జనతా శిబిరం పుచ్చుకొన్న స్వాములందరూ ఇప్పుడు ఇందిరాకాంగ్రెస్ ప్రవేశంకోసం

ఒంగోలు వార్తలు

తహతహలాడుతున్నారు; విరహతాపం అనుభవిస్తున్నారు; ఆ పార్టీ నాయకుల వాకిళ్ళముందు పడిగాపులు కాస్తున్నారు. ఏ గడ్డికరచి అయినా ఇందిరా కాంగ్రెస్ 'హస్తం' అభయం పొందితే, గెలుపుతాయమనే ఆశతో ఊగిస లాడుతున్నారు. ఇందిరమ్మ గాలిలో తమ పార్టీ మార్పులు, తప్పొప్పులు కొట్టుక పోతాయని వారి నమ్మకం.

ఈ అవకాశవాదంలో శ్రీ బి వెంకటే శ్వర రెడ్డి అందర్నీ తలదన్ని, ఇందిరా కాంగ్రెస్‌లో చేరిపోయాడు. ఈయన మొన్నటి శాసనసభ ఎన్నికలలో జనతా అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన వ్యక్తి. జనతానుంచి ఇందిరాకాంగ్రెస్‌లోకి మొదలు కానున్న నాయకుల మహాప్రస్థానానికి ఇది నాంది అని అనుకోవచ్చు.

ఈ ఎన్నికల్లో గెలుపు ఓటముల సంగతి ఎటున్నా, జనతా, ఇందిరా కాం గ్రెస్‌లు రెండూ బలాబలాలను తేల్చుకోవ డానికి సన్నద్ధమౌతున్నాయి. మునిసిపల్ ఎన్నికలను ఈ రెండుపార్టీలు ప్రతిష్ఠా సమస్యగా తీసుకొనబోతున్నాయి. అందు వల్లనే అభ్యర్థుల నిర్ణయంగురించి అప్పుడే ఊహాగానాలు బయలుదేరినాయి.

ఇందిరమ్మ గాలిదుమారం ధాటికి తట్టు కుని నిలబడే గట్టి అభ్యర్థికోసం జనతా పార్టీ కాగడాలువేసి వెదుకుతున్నది. ఈ విషయంలో జనతా నాయకులు ఒక నిర్ణ యానికి వచ్చారని, శ్రీ సుంకు బలరామ్‌ను తమ అభ్యర్థిగా నిలబెట్టాలని నిశ్చయించా రని ఒక పుకారు. ఇందులో నిజానిజాల సంగతి ఇంకా తేలలేదు. శ్రీ బలరాం

–కొరవ 10 వ పేజీలో

# మాటకచేరి

## తెరెసా శరణాలయాన్ని - ఆ మహనీయ మానవాలయాన్ని ఇంతలోనే మరచిపోయారా?

సరిగ్గా మూడేళ్ళక్రితం నెల్లూరులోని తెరెసా అనాథశరణాలయం గూర్చి తొలి సారిగా 'ఆదివారైతు' రాసినప్పుడు, అది ఎందరి హృదయాలను కదలించిందో, ఎందరిలో మానవతను మేల్కొల్పిందో, ఎన్ని కళ్ళలో నీరు కలిపిందో ఊహించ లేము. శరణాలయం ఒక యాత్రాస్థలమై పోయింది. ఎక్కడెక్కడినుండో వచ్చి గట్టు కొని వచ్చి శరణాలయాన్ని చూచి, ధనమో వస్తువో ఇచ్చి వెళ్ళేవారు. కొందరైతే శాశ్వతంగా నెలనెలా విరాళం- పాతికో పరకో–పంపుతామన్నారు. మరి కొందరు నెలకొకసారి బియ్యం యిస్తా మన్నారు. ఇంకొందరు గుడ్డలు, పాత్రలు సగైరాలిస్తామన్నారు. వాళ్ళంతా సంప న్నులు కాదు; అతిసామాన్యులు – మధ్య తరగతి రైతులు, ఉద్యోగులు, విద్యార్థు లవీతరులు.

మేమప్పుడే హెచ్చరించాం–ఒక దీన గాథ, త్యాగగాథ విన్నప్పుడు హృదయం ఆర్ద్రమౌకావడం; తాముకొంత త్యాగం చెయ్యాలనే భావావేశం కల్గడం సహజం. ఐతే అది నిలకడగా నిలిస్తేనే మానవత్వం- అని రాశాం. సరిగ్గా అదే జరిగింది తెరెసా శరణాలయం విషయంలో! కొన్నాళ్ల గడిచేసరికి అదికాస్తా మన జ్ఞాపకాల పొరలమధ్య నలిగి మరుగునపడిపోయింది. నిత్యం ఎన్నోసమస్యలతో చీకాకులతో సత మతమయ్యే సామాన్యులందరి సహజమే!

**గోపి**

ఇన్నేళ్ళ తర్వాత ఇప్పుడు మళ్ళీ ఆ శరణాలయాన్ని, అందులో జరుగుతున్న మహనీయమైన మానవసేవను చూస్తే ఒకరక నిరంతర ప్రయాణమా అనిపి స్తుంది ఎనిమిదిమంది సిస్టర్లున్నారు-విసు గన్నది వారి మనసులో కనిపించదు. ఎప్పుడూ చిరునవ్వులతో, సేవచేయడం తమ జీవితధర్మమైనట్టు చేస్తూ ఆ యువ తులు. 'నిర్మలహృదయభవన్' అన్న పేరును సార్థకం చేస్తున్నారనిపిస్తుంది.

1972 లో మద్రాసు బిషప్పుగారు సమీ పాన నెలకొల్పిన ఈ శరణాలయాన్ని మునసబుకు కాండ్రాయుపాళెంవద్ద గల పదిసెంట్ల భూమి విరాళంగా ఇచ్చిన కర్మాగారిన భవనంలోకి తరలిరాగా, ఆనాటినుంచి ఎన్నివేలమంది అభాగ్యులకు అనాథలకు అది నీడనిచ్చిందో లెక్కలేదు. 'జనులవలన తిరస్కృతులు, సమాజ బహిష్కృతులూ' అయిన నిర్భాగ్యులెందరికి అది ఆశ్రయం ఇచ్చిందో చెప్పలేము. ఎవరూ 'దిక్కులేనిదావు' దాపకూడ దంటుంది మదర్ తెరెసా. ఆ కెవ్వరూ లేరు – అని కలవరపడుత వెళ్ళిపోవడం అన్నది మహాదారుణం; ఆ నిస్సహాయుల నిర్భాగ్యతలను లేకుండా చేయడానికే విని వరీస్ ఒక్క దాతలను స్థాపించిందామె. "We want the dying to know that there are people who really love them, who really want them atleast for the few hours that they have to live; to know human and divine love" అంటుంది మదర్ తెరెసా. శరణాలయంలోని ఎనిమిదినెలల అనాథశిశువునుండి, ఎనభయ్యేళ్ళ అభాగ్య వృద్ధుందాకా చూస్తుంటే ఆమాటలే గుర్తు కొస్తాయి.

పసికూనలమంది పసికందులున్నారు అప్పుడు శరణాలయంలో–తల్లులేనివారు, తండ్రిలేనివారు, తలిదండ్రులేనివారు, ఎక్కడో రాత్రివేళ, కాలువగట్టుమీద, చెట్టునీడన కంప పారేసిన దిక్కులేని బిడ్డలు, ఒక్కొక్క శిశువు ఒక్కొక్క కథ. 'పాపం పుణ్యం ప్రపంచ మార్గం ఏమీ తెలియని' ఆ పసిబిడ్డల్ని చూస్తుంటే ఈ సమాజానికి వ్యాఖ్యానాలా వాళ్ళు అనిపిస్తుంది. వాళ్ళను పాలిచ్చి, మమకారంతో కలిగించేటి తెప్పమానేటి కాపాడుతున్న ఆ సిస్టర్లలోని మాతృత్వం ఆశ్చర్యం కల్గిస్తుంది. ఇద్దరు బిడ్డలతో వేగలేక విసుక్కుంటాం మనం. ఒకసారి

–కొరవ 8 వ పేజీలో


కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షించబడినది.
మీ టేప్ రికార్డర్ రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరి

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత: ఇండో నేషనల్.

# నిరుద్యోగులను చిత్రంగా మోసం చేస్తున్న ముఠా!

నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలకు సంబంధించి జిల్లాలో చిత్రమైన మోసం జరుగుతూంది. ఇన్నాళ్ళూ ఇది చాలా రోజులుగా ఒక రాకెట్‌మాదిరిగా నడుస్తున్నది. ఇటీవల కావలి తాలూకా కవురు గుంటలో జరిగిన ఒక సంఘటనవల్ల ఈ దగా బయటపడింది.

కవురుగుంటకు చెందిన గుండి నరసయ్య అనే దళిత యువకుడు 8 వ తరగతి చదివి, 1970 సెప్టెంబరు 1 తేదీన ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో పేరు నమోదు చేసుకున్నాడట. తర్వాత అతనికి ఇంటర్వ్యూలైతే చాలా వచ్చాయట గాని ఉద్యోగం మాత్రం ఎక్కడా దొరకలేదు. అయినా ఓపిక పట్టి విధిగా క్రమం తప్పకుండా ఎక్స్చేంజిలో సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొంటూనే ఉన్నాడు.

ఇట్లా ఉండగా, 1977 నవంబరు 19 తేదీన మలేరియా డిపార్ట్‌మెంట్లో ఫీల్డు వర్కర్ ఉద్యోగానికి ఎక్స్చేంజి నుంచి నరసయ్యకు ఇంటర్వ్యూ పిలుపు వచ్చిందట. షరామామూలుగా ఇంటర్వ్యూకు వెళ్ళాడు, వచ్చాడు. ఉద్యోగం రాలేదు. తర్వాత దాదాపు ఒక్క సంవత్సరానికి నరసయ్య ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజికి వెళ్ళి, 'అయ్యా! నా రిజిస్ట్రేషన్ రిన్యూ చేయండి' అని అడిగితే, చెప్పారట: ఆఫీసు వారు ఇచ్చిన కారణం ఇది-1977 నవంబరు 19 తేదీన మలేరియాశాఖవారు జరిపిన ఇంటర్వ్యూలో నరసయ్య ఫీల్డ్‌వర్కర్‌గా సెలెక్ట్ కాగా, ఆ విధంగా ఉద్యోగం లభించినట్లు

## జిల్లా వార్తలు

ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజివారికి తెలియజేయడంవల్ల, అతని పేరు నిరుద్యోగుల జాబితానుంచి తొలగించేశారట. నరసయ్య వెంటనే మలేరియా డిపార్ట్‌మెంటుకు వెళ్ళి 'ఇదేమి అన్యాయం మహాప్రభో' అని ఆక్రోశించాడట. వాళ్ళు రికార్డు చూపి ఇంటర్వ్యూ తర్వాత అతనికి అపాయింట్‌మెంట్ ఉత్తర్వు పంపినాము; అతను ఈ కోస్తాలో లేనందున అది తిరిగి వచ్చినదని చెప్పారట.

అంతటితో ఆ యువకుడు హతాశుడై, స్వగ్రామం వెళ్ళి బ్రాంచ్ పోస్టుమాస్టర్ను అడిగాడట - తన పేర మలేరియాశాఖ నుంచి ఏవైనా జాబులు వచ్చాయా అని. రాలేదని చెప్పాడట ఆయన. పాపం, ఆ యువకుడు చేతికి వచ్చిన అవకాశం జారిపోయి, తిరిగి నిరుద్యోగవర్గంలో కలిసిపోయాడు.

జరిగింది ఇదే అయితే, ఏదో పొరపాటు, లేక అధికారుల పొరపాటు అని సరిపెట్టుకోవచ్చు. కాని నరసయ్యకు ఇంటర్వ్యూ కార్డు వచ్చిన పదిహేను రోజులకు ఒక సంఘటన జరిగింది. నెల్లూరుకు చెందిన ఒక ఘరానా మనిషి, కొత్తపల్లి కవురుగుంటకు చెందిన ఒక వ్యక్తిని వెంటబెట్టుకొని నరసయ్య ఇంటికి వెళ్ళి అతని తండ్రి నరసింహాను కలుసుకొని, 'నీ కుమారుడికి మలేరియా డిపార్ట్‌మెంట్లో ఫీల్డు వర్కర్ ఉద్యోగం ఇప్పిస్తాం; రు 300 లు ఇవ్వమని అడిగారట. అతను నిరుపేద; ఏ రోజు కారోజు కష్టించి పొట్టపోసుకునే వాడు. ఇవ్వలేనన్నాడట. అంతటితో వాళ్ళు తిరిగివచ్చేశారట.

ఇంటర్వ్యూ తర్వాత ఈ ఘరానాలు తమంతటాముగా నరసయ్యను వెతుక్కొని రావడంచూస్తే ఏదో గోల్మాల్ చేసినట్టు కన్పిస్తూంది. మలేరియాశాఖలో నరసయ్య సెలెక్ట్ అయిన తర్వాత, అది తెలుసుకొని, అతనికొచ్చిన ఉద్యోగం

-కొరవ 10 పేజీలో

# మునిసిపాలిటీ ఆదాయం రెండు కోట్లు దాటింది!

నెల్లూరు మునిసిపాలిటీ 1979-80 బడ్జెటు రెండుకోట్ల రూపాయలు దాటిపోయింది. ఆర్థిక సంవత్సరారంభానికి మిగులు ధనం 67 లక్షలా 97 వేలా 644 లుంటుందట. ఈ సంవత్సరంలో కోటి 65 లక్షలా 82 వేలా 781 లు ఆదాయం రాగలదని అంచనా వేస్తున్నారు. అంటే మొత్తం 2 కోట్లా 33 లక్షలా 80 వేలా 425 లన్నమాట.

అందులో కోటి 81 లక్షలా 49 వేలా 69 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. పోగా సంవత్సరాంతానికి 58 లక్షలా 31 వేలా 364 లు మిగలవచ్చు.

ఇందులో హెచ్చుతక్కువ 25 శాతం- అంటే దాదాపు 58 లక్షలా 45 వేల రూపాయలు- సిబ్బంది జీతభత్యాల క్రింద పోతుంది. 17 శాతం- ఇంచుమించు 39 లక్షలు- అప్పులు, వడ్డీల చెల్లింపు వగైరాలకు ఖర్చవుతాయి. పోతే, మిగిలిన 58 శాతం- అంటే కోటి 695 లు- అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించారు. వాటి వివరాలు స్థూలంగా ఇవి-

భవన నిర్మాణాలు, నిర్వహణలకుగాను 3½ లక్ష; రోడ్లకు 60 లక్షలు; సెకండరీ స్కూలు భవనాలకు 2½ లక్ష; మరుగుదొడ్లు కట్టడానికి 2 లక్షలా 80 వేలు; మార్కెట్ల అభివృద్ధి పథకానికి 4 లక్షలు; పావు రూములకు 8 1/2 లక్ష; పార్కులు తోటలకు 2 1/2 లక్ష; డ్రైయినేజీ పథకం

## సింహపురి సమస్యలు


అభివృద్ధికి 20 లక్షలా 60 వేలు; మురికివాడల్లో బావుల త్రవ్వకానికి 50 వేలు; భూమి సేకరణకు 2 1/2 లక్ష; స్కూళ్లకు ఫర్నిచరుకు లక్ష; మిగతా చిల్లర మల్లర ఖర్చులకు 9 లక్షలా 10 వేలు.

బలహీన వర్గాలకు చెందినవారు ఎక్కువ నివసించే ప్రాంతాల్లో మంచినీళ్ళు వగైరా సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి ప్రత్యేక శ్రద్ధ వహించబోతున్నామని కమిషనర్ శ్రీ వి.ఆర్. గోపాలపట్నాయక్ చెప్తున్నారు.

పెరిగిపోతున్న జనాభా దృష్ట్యా, సమృద్ధిగా నీరు సరఫరా చేయడంకోసం

-కొరవ 12 వ పేజీలో


# సిరి సంపదలకు నెలవు సుఫల ఎరువు




## ఫ్రిల్డ్ 20:20

భారతదేశంలో రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ) వారు ప్రప్రథమముగా "ప్రిల్డ్" పద్ధతిలో సంకీర్ణ రసాయనిక ఎరువు సుఫల (ANP) 20 : 20 అను పేరుతో విడుదల చేసినారు. ఈ "ప్రిల్డ్" రసాయనిక 20 : 20 ఎరువు, వారిచే ట్రాంబేలో ఆధునిక పద్ధతిలో క్రొత్తగా నిర్మింపబడిన కార్మాగారములో తయారు చేయబడినది.

ఈ ఎరువు భారత దేశములో మొట్టమొదటి సారిగా ప్రిల్స్ రూపములో తయారుచేయ బడుచున్నది.

మొక్కలకు అత్యధికముగాను, త్వరగాను పోషక పదార్థములను అన్ని దశలలోను అందించుటకు ఒకే పరిమాణముగల ప్రిల్స్ రూపములో యుండి, మంచి శక్తివంతముగా తయారు చేయబడుచున్నది, 20:20

ఈ ఎరువు ఆహార పంటలకు వరి, జొన్న, సజ్జ మరియు పొగాకు, ప్రత్తి మిరప వాణిజ్య పైరులకు ఉత్తమమైనది

పైరుల ఉత్తమ ఎన్నిక ఆర్.సి.ఎఫ్. వారి ప్రిల్డ్ 20:20

RCF

రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.
5-10-173 ఫతేమైదాన్ రోడ్,
హైదరాబాద్-500 004.

# దాసరి దృష్టిలో సత్యజిత్ రే, శ్యామ్ పలాయనవాదులట!

ఈ నెల 'విజయచిత్ర' లో దర్శకుడు దాసరి నారాయణరావుతో గోష్ఠి ప్రచురించారు. అందులో ఆయన వెలిబుచ్చిన కొన్ని భయంకరమైన అభిప్రాయాలను చూసి ఆశ్చర్యపోయాము.

"సత్యజిత్ రాయ్, శ్యామ్ బెనగల్ చిత్రాలపట్ల మీ అభిప్రాయం ఏమిటి?" అని ప్రశ్న.

"వాళ్ళది కేవలం పలాయనవాదం! ఏవో కొన్ని సమస్యలను వాస్తవిక ధోరణిలో చూపించినంతమాత్రాన వాళ్ళు తీసిన గొప్ప చిత్రాలని అనుకోవడం పొరపాటు. ఆ సమస్యలను ప్రజలు ఎలా పరిష్కరించుకోగలరన్నది చూపినప్పుడే దర్శకుని గొప్పతనం తెలుస్తుంది. అంతే ఒక్కొక్కరు తమ తమ ధోరణుల్లో సమస్య పరిష్కారాన్ని చూపవచ్చు. అది కొందరికి నచ్చవచ్చు; నచ్చకపోవచ్చు. అయినప్పటికీ దర్శకుడన్నవాడు తన చిత్రంద్వారా 'కొన్ని సామాజిక సమస్యలను ఎలా పరిష్కరించుకోవడం' అన్న విషయాన్ని ప్రజలకు స్పష్టంగా చెప్పితీరాలి" ఇదీ దాసరివారి సమాధానం.

ఏ దృష్టి ఉన్నా ప్రేలాపన? సత్యజిత్ రే, శ్యాంబెనెగల్ పలాయనవాదులా? వాళ్ళు తీసిన చిత్రాలు గొప్పవనుకోవడం పొరపాటా? ఏమిటీ అర్థంలేని వాగుడు?

సత్యజిత్ రే, శ్యామ్ బెనెగల్ చిత్రాలు చూసే అంటున్నారా దాసరి ఈ మాట? చూసినా అర్థంకాక, వాటి విశిష్టత తమ అర్థంచేసుకోలేక అంటున్న మాటలా ఇవి? పలాయనవాదం అంటే ఏమిటో దాసరికి అర్థమైనట్టులేదు. దానికి ఆ వాదాన్ని అర్థంచేసుకోవడం అయనకు పెద్ద కష్టమేమీకాదు. ఎ మవల్లనంటే, ఆ వాదానికి ప్రతిబింబాలనదగినవాటిలో తన చిత్రాలూ వున్నాయి.

వాస్తవ జీవితాన్ని, జీవిత వాస్తవాన్ని

## సినిమా

కాపీవు మరపింప చేయడం పలాయనవాదం. నిస్సారమూ బాధకరమూ సమస్యాభరితమూ అయిన జీవితాన్ని తాత్కాలికంగా తొలగించుకొని, ఏ రమ్య ఊహాలోకాలలోనో కృత్రిమ ప్రపంచంలోనో విహరింపచేయడం పలాయనవాదం. బ్రతుకులోని చేదును మరచిపోవడానికి త్రాగుబోతు మత్తులో జోగుతాడు. అటువంటి మత్తును మైకాన్నే పలాయనవాదం అంటారు. అది సినిమాల్లో ఇటీవల విపరీతంగా అల్లుకుపోయింది. నిత్యజీవితంలో మనకు సత్యసాధారణంగా తారసిల్లని కృత్రిమ వాతావరణాన్ని తెరమీద సృష్టించి, ప్రేక్షకులను మైమరపింపచేయడం జరుగుతూంది. యద్దనపూడి సులోచనారాణి నవలలు, ఆనవలలాధారం చేసుకొని తీసిన చిత్రాలు అందుకు ఉదాహరణలు.

దాసరిగారి 'శివరంజని' నే తీసుకోండి. అది తెలుగువారి సామాజిక జీవితంకాదు. ఒక సినిమానటి జీవితంలో ఒకానొక కృత్రిమమైన సమస్య. దానికి ఆ సినిమానటి అంతటిస్థితి! రావడానికి సినిమా పరిశ్రమలో ఎన్నో ఇబ్బందులు పడివుండాలి; ఎన్నో సమస్యల నెదుర్కొనివుండాలి. అవి ఆ కష్టాలు, ఆ సమస్యలు—సినిమాలోకం నిజస్వరూపానికి నిలువుటద్దాలు. కాని ఈ చిత్రంలో అవేమీ కనిపించవు. ఆమె ఒక్క దెబ్బతో పెద్ద హీరోయిన్ అయిపోతుంది. ఆ తర్వాత ఆమె జీవితంలో కొన్ని చిక్కులు వస్తాయి. అవైనా సహజమైనవి కావు. సగటుమనిషి దృష్టిలో సినిమాతార జీవితం ఒక వట్టిపాన్పు. ఆ పాన్పును చూపి, ప్రేక్షకుణ్ణి మైమరపించాలని చేసిన ప్రయత్నమే పలాయనవాదం.

మరి సత్యజిత్ రేలో దాసరి మహాశయునికి ఎక్కడ పలాయనవాదం కనబడిందో మనలాంటివాళ్ళకు అర్థంకాదు. ఏ చిత్రంలో ఏ సన్నివేశంలో, ఏ ఫ్రేములో ఆయన పలాయనవాదాన్ని దట్టించగల్గాడో మనకు తెలియదు. సత్యజిత్‌రే ఖ్యాతికి లోకమంతా వద్దగా కనబడుతుంది. పలాయనవాదం దట్టంగా అలుముకొన్న చిత్రాల్లో దాసరి

—తరువాయి 11 వ పేజీలో

కథ పాతదే అయినా కథనం బాగుంది—

# ఏది పాపం ఏది పుణ్యం?

మానవ ప్రాణాలకన్నా, వగువ మానానికి విలువనిచ్చే ఈ సమాజంలో ఒక నిండుప్రాణాన్ని కాపాడేందుకు పదినిముషాలపాటు మానం తాకట్టు పెట్టడంలో తప్పేమిటని నిరూపించే యువజంట దాంపత్య జీవిత చిత్రీకరణే 'ఏది పాపం ఏది పుణ్యం?' చిత్రం.

ఒక కుగ్రామంలో ధనిక భూస్వామి ఒకడు తన కూతురు (అరుణ)తోపాటు, పాలేరు కొడుకు (రామం)ను కూడా పట్నంలో చదివిస్తాడు. ఇద్దరూ ఒక క్లాసులో సహపాఠకులైనప్పటికీ రామం అరుణను అమ్మాయిగారుగానే గౌరవిస్తాడు. చదువుముగిసి, సొంత ఊరు చేరినా వీరిద్దరి మధ్య భక్తి గౌరవాల తెరలున్నప్పటికీ ప్రేమతో కూడిన సాన్నిహిత్యం ఏర్పడదు. అరుణ అన్న ఆడ్డొచ్చిన అంభోతులాగా ఊరిమీద పడితిరిగే జులాయిరకం. అతడి ప్రోద్బలంతో అరుణకు పెళ్ళిసంబంధం కుదురుతుంది. అయితే పెళ్ళికొడుకు డబ్బుకుగడ్డితినే తండ్రిచేతిలో కీలుబొమ్మ. అది బయటపడగానే, అరుణ అనుకున్న ముహూర్తానికి రామంచేత తాళి కట్టించుకొంటుంది. వంశగౌరవం, పరువు మర్యాదలకు ప్రాకులాడే తల్లిదండ్రులు ఆ జంటను ఇంటినుండి వెళ్ళగొట్టారు. పట్నంచేరిన రామం, స్నేహితుని సాయంతో ఉద్యోగస్థుడవుతాడు. దురదృష్టవశాత్తు అతనికి గుండెజబ్బు వస్తుంది. ఆపరేషనుకి డబ్బుకావాలి. పుట్టినింటి ఆశతో అరుణ తల్లిదండ్రులను ప్రాధేయపడుతుంది. తండ్రి కఠినంగా కాదంటాడు. ప్రయత్నాలన్నీ విఫలమైన తర్వాత పదివేలకోసం రామం బాస్‌కు తన మానాన్ని

## ప్రసాద్

పదినిముషాలపాటు తాకట్టుపెట్టి, భర్తను బ్రతికించుకొంటుంది. రామం కోలుకున్న తర్వాత, తన మలినశరీరాన్ని అతనివ్వలేక ఆత్మహత్యకు పాల్పడుతుంది. రామం కంతెలుసుకొని ఆ ప్రయత్నాన్ని నివారించి, అరుణను అక్కున చేర్చుకుంటాడు. ఇదీ స్థూలంగా కథ.

కథ పాతదే! అయినా కథనంలో కొత్తదనం వుంది. కొన్ని సన్నివేశాలు ఎబ్బెట్టుపనంలేకుండా, మామూలుగా మన తెలుగు సినిమాలలో కన్పించే చెలికాండ్లకు పోకుండా సహజంగా వున్నాయి. ముఖ్యంగా పీటలమీద పెళ్ళి ఆగిపోయినప్పుడు అరుణ తెగువచూపి రామంచేత తాళికట్టించుకొనే సన్నివేశం, కాలేజీలో

—తరువాయి 10వ పేజీలో

మీ కేశసంపద
మీరు కోరినటు
మీ శిరోజాలంకరణ
మీకు మెచ్చేటట్లు
తీర్చిదిద్దే అధునాతన సెలూన్

టిప్‌టాప్
హేర్ కటింగ్ సెలూన్

ప్రకాశంపంతులు షాపింగ్ సెంటర్
(మురళీకృష్ణ క్యాంటీన్ ప్రక్కన)
మద్రాసుబస్టాండు - నెల్లూరు.

అమితాబ్, కమలహాసన్ స్టైల్ కటింగులు
లెంగ్త్ కటింగులు మొదలగు అన్నిరకముల క్రాపులు
అందముగా చేయబడును.
షాంపో వాషింగ్ మా ప్రత్యేకత

గ్రామాలే మన గమ్యం

మన గమ్యం గ్రామాభ్యుదయం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడాలంటే మారుమూల పల్లెలకుకూడా రహదార్లు అవసరం. అందుకే ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ అదనంగా ఈ ఏడాది 1137 గ్రామాలకు బస్సులు నడుపుతోంది.

దీనికోసమే గ్రామాలకు బస్సులు నడిపే ఒక పథకానికి 1978 అక్టోబరు 2న ప్రారంభోత్సవం చేశారు.
దీనితో 3211 అదనపు గ్రామాలకు 777 కొత్త బస్సురూట్లు ఏర్పడ్డాయి.

త్వరలో మరిన్ని గ్రామాలకు యీ కొత్తపథకంక్రింద బస్సు సౌకర్యాన్ని కలిగిస్తారు.

బస్సులద్వారా ప్రగతి సందేశం పల్లెలకు అందుతూంది

డైరెక్టర్ జెనరల్,
సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

37/78-79.

